క్లుప్తంగా

అన్యాయాన్ని ప్రశ్నించడం నేరమా..?

• మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



దళిత కుటుంబంతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు సిటీ: రాష్ట్ర ప్రజలకు ఇంకా స్వాతంత్య్రం రాలేదని.. పేద దళిత కుటుంబం తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడం నేరమానని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. డైకస్ రోడ్డులోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ఇంకా స్వాతంత్య్రం రాలేదని, ఇక్కడ జరుగుతున్న నేరాలు, ఘోరాలే దీనికి నిదర్శనమని చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అనికేపల్లి పంచాయతీలో గిరిజనులు సుభాషిణి, మల్లికార్జున కుటుంబం చెరువు ఒడ్డున ఒకటిన్నర ఎకరాల్లో సాగు చేసుకుంటున్నారని, ఈ తరుణంలో టీడీపీ నేతలు ఆ భూమిలో గ్రావెల్‌ను తవ్వుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై వారు కాళ్లు పట్టుకొని ప్రాధేయపడినా కనికరం చూపలేదని మండిపడ్డారు. తమకు జరిగిన అన్యాయాన్ని బాధితులు ప్రశ్నిస్తే, వారిని అరెస్ట్ చేయాలని సోమిరెడ్డి ఆదేశించారని ఆరోపించారు. వారిని వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారని, అయితే స్థానిక గిరిజన నేతలు, మీడియా అక్కడికి వెళ్లడంతో రచ్చవుతుందనే ఉద్దేశంతో సంతకాలు పెట్టించుకొని పంపారన్నారు. బాధితురాలి తల్లిని తీసుకెళ్లి తమ పొలంలో మట్టిని తవ్వలేదని చెప్పించేందుకు యత్నించారని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రజలు, దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని చెప్పారు. సోమిరెడ్డికి ప్రజలు అవకాశమిచ్చింది ఇందుకేనానని ప్రశ్నించారు. ఇప్పటికైనా వ్యవహార శైలిని మార్చుకోకపోతే భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు.

క్రీడాసామగ్రి పంపిణీ

పొదలకూరు : మండలంలోని ఇనుకుర్తి జెడ్పీహైస్కూల్లో క్రీడా వస్తువులను దాతలు అట్లా ప్రభాకర్‌రెడ్డి, దుగ్గిశెట్టి సూర్యనారాయణ విద్యార్థులకు గురువారం అందించారు. వైస్ చైర్మన్ బి.సుమతి, ఉపాధ్యాయులు బి.పెంచలరెడ్డి, చిన్నయ్య, గ్రామపెద్ద అక్కెం కోటారెడ్డి పాల్గొన్నారు.

ఊరూరా.. స్వాతంత్య్ర వేడుక

78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు సర్వేపల్లి నియోజకవర్గంలో గురువారం అంబరాన్నంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, విద్యాలయాలు, పోలీస్‌స్టేషన్, యూనివర్సిటీల్లో మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. పలు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వెంకటాచలం : అక్షర విద్యాలయంలో విద్యార్థుల ప్రదర్శన



ముత్తుకూరు : పోర్టు సెక్యూరిటీల కవాతు



పొదలకూరు : సీహెచ్‌సీలో..

పొదలకూరు : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.సుబ్బారాయుడు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, ఎంపీడీఓ టి.నగేష్‌కుమారి, మాజీ సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు జి.శ్రీనివాసులు, కేతు రామిరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు దస్తగిరి పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.సారంగపాణి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసు కవాతు ప్రదర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఆర్.రాంబాబు జెండాను ఆవిష్కరించారు. ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, మహ్మదాపురం పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు జాతీయ జెండాను ఎగురవేశారు. పొదలకూరు ఒకటో సచివాలయంలో సర్పంచ్ చిట్టెమ్మ జెండాను ఆవిష్కరించగా ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, సెక్రటరీ దొరబాబు, వార్డుసభ్యులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ శివనాయక్, ఏఓ వాసు జెండాను ఎగురవేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

వెంకటాచలం : మండలంలోని నిడిగుంటపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గత విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.15 వేల చొప్పున మొత్తం రూ.1.65 లక్షల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. పాఠశాల మాజీ హెచ్‌ఎం రవీంద్రరెడ్డి రూ.17,500, కాసుల కృష్ణవేణి రూ.10 వేల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. అలాగే క్రీడా పోటీల్లో విజేతలకు బీజేపీ మండలాధ్యక్షుడు కుంచి శ్రీనివాసులు రూ.5 వేల నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చలపతి, పాల్గొన్నారు. సరస్వతీనగర్ వద్దనున్న తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో డైరెక్టర్ మాడభూషి సంపత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్య్ర దినోత్సవ ఔనత్యాన్ని వివరించారు.

కృష్ణపట్నం పోర్టులో..

ముత్తుకూరు : మండలంలోని అదానీ కృష్ణపట్నం పోర్టులో సీఈఓ జీజేరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెక్యూరిటీ గార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గండవరం సుగుణ, ఎంపీడీఓ ప్రత్యూష మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం ఎదుట తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, జెడ్పీ హైస్కూల్‌లో సర్పంచ్ బూదూరు లక్ష్మి, మత్స్యకళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రమణియన్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని సచివాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

మహనీయుల త్యాగఫలం స్వాతంత్య్రం

మనుబోలు : ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా స్వేచ్ఛా స్వాతంత్య్రాలు వచ్చాయని ఎంపీపీ గుండాల వజ్రమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆమె ఎగురవేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు, పీహెచ్‌సీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. మనుబోలులో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్సై అజయ్‌కుమార్, సర్పంచ్‌లు పద్మమ్మ, వేణుగోపాల్, జాంబవతమ్మ, ఏడుకొండలు, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, ఈఓపీఆర్డీ ప్రసాద్, ఏఓ రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.



మనుబోలు: సెల్యూట్ చేస్తున్న ఎస్సై అజయ్‌కుమార్

మహనీయుల త్యాగాలను గుర్తించుకోవాలి

• ఇన్‌చార్జి వీసీ విజయభాస్కరరావు



వీఎస్‌యూలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ తదితరులు

వెంకటాచలం : దేశానికి స్వాతంత్య్రం తీసుకురావడానికి పోరాడిన మహనీయుల త్యాగాలను నేటితరం యువత గుర్తించుకోవాలని వీఎస్‌యూ ఇన్‌చార్జి వీసీ విజయభాస్కరరావు తెలిపారు. మండలంలోని కాకుటూరు వద్దనున్న విక్రమసింహపురి యూనివర్సిటీ(వీఎస్‌యూ)లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మార్పులు, డిజిటలైజేషన్, ఈ–లెర్నింగ్‌పై దృష్టి, పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ వీఎస్‌యూ ముందుకు సాగుతుందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్షసాధనకు అనుగుణంగా చదువుల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపల్ సీహెచ్.విజయ, సిబ్బంది పాల్గొన్నారు.



వెంకటాచలం : నిడిగుంటపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



ముత్తుకూరు : మండల పరిషత్ కార్యాలయం వద్ద..



మనుబోలు: జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వజ్రమ్మ



పొదలకూరు : ఎంపీపీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎంపీపీ



మనుబోలు: పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



ముత్తుకూరు : కృష్ణపట్నం పోర్టులో జెండాను ఆవిష్కరిస్తున్న సీఈఓ జీజే రావు

పేద విద్యార్థులకు సాయం



కోవూరు : నగదు సాయం అందజేస్తున్న వైస్ ఎంపీపీ



ఇందుకూరుపేట: నరసాపురంలో..

కోవూరు : కోవూరు జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన నలుగురు పేద విద్యార్థులకు నగదు సాయాన్ని గురువారం అందించారు. పాఠశాలలో చదివిన సందీప్, సదిక్, సాయిబాబు, షరీఫ్‌లకు రూ.10 వేల వంతున అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివుని నరసింహులురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• **ఇందుకూరుపేట:** గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 587 మార్కులు సాధించిన మండలంలోని నరసాపురం విద్యార్థిని హరిప్రియకు రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు. తాము బోధించే సబ్జెక్టుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆయా ఉపాధ్యాయులు సైతం రూ.20 వేల నగదును అందించారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు హెచ్‌ఎం నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



విడవలూరు : చిన్నారికి ఎఫ్‌డీ బాండ్ అందజేత

• **విడవలూరు :** స్థానిక జెడ్పీ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న మడపర్తి మోహనశ్రీకి పాఠశాల పూర్వ విద్యార్థి సోమవరపు జనార్ధన్‌రెడ్డి దాతృత్వంతో పాఠ్య పుస్తకాలతో పాటు చిన్నారి పేరుమీద రూ.18 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఆ బాండ్‌ను మన సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్ పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం



కొడవలూరు : మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకొంటున్న సునీల్‌కుమార్



వీఆర్వో శ్రీహరి పొదలకూరు



హెచ్‌సీ సుబ్బారావు పొదలకూరు



జూనియర్ అసిస్టెంట్ శేఖర్

కొడవలూరు : విధి నిర్వహణలో ప్రతిభ చూపిన ఉద్యోగులకు స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పురస్కారాలు అందజేశారు. బుచ్చి తహసీల్దార్ కార్యాలయంలో సబార్డినేట్‌గా పనిచేసే సీహెచ్.సునీల్‌కుమార్‌కు నెల్లూరులో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ చేతుల మీదుగా గురువారం పురస్కారం అందజేశారు. విడవలూరు తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేసే గజ్జల శేఖర్‌కు కావలి ఆర్డీఓ శీనానాయక్ పురస్కారం అందజేశారు.

• **పొదలకూరు :** పట్టణ వీఆర్వో శ్రీహరికి ఉత్తమ పురస్కారం లభించింది. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. పొదలకూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బీవీ సుబ్బారావుకు సేవాపతకం లభించింది. మంత్రి నారాయణ చేతుల మీదుగా దీనిని అందుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



మనుబోలు : మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ గుండాల వజ్రమ్మ తహసీల్దార్ సుబ్బయ్యకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఈ మేరకు కలిసి సన్మానించారు. రాజకీయాలకతీతంగా రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. సర్పంచ్ కంచి పద్మమ్మ, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, నాయకులు నవకోటి, మణి, సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగమణి పాల్గొన్నారు.

ఫ్రీజర్ వితరణ



ఇందుకూరుపేట : మండలంలోని మైపాడు పంచాయతీ నరసాపురానికి చెందిన పామంజి నరసింహ తన తండ్రి పోలయ్య జ్ఞాపకార్థం ఫ్రీజర్(శవపేటిక)ను వితరణ చేశారు. సుమారు రూ.80 వేల విలువ చేసే ఫ్రీజర్‌ను పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యంకు అందజేశారు. సర్పంచ్ వెంకయ్య, శివాలయ చైర్మన్ కనుపూరు సురేంద్రబాబు, చంద్రశేఖర్, సంగం మురళీ, గంపల సుబ్రహ్మణ్యం, గోపీ, నాగరాజు పాల్గొన్నారు.

త్రివర్ణ శోభితం

కోవూరు నియోజకవర్గంలో వాడవాడలా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆశ్రమాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రతిఒక్కరూ జాతీయ జెండాకు వందనం చేసి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.



ఇందుకూరుపేట : పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆశ్రమ సభ్యులు



ఇందుకూరుపేట : వంద అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

ఇందుకూరుపేట : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాగేంద్రబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ గంధళ్ల శంకరయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వీరేంద్రబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కోఆపరేటివ్ బ్యాంక్‌లో సీఈఓ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రభాకర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. కొత్తూరు జీవీకే చిన్మయ విద్యాలయంలో కరస్పాండెంట్ హరిత, హరీష్ చైతన్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంఈఓ సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు.

గాంధీ ఆశ్రమంలో...

పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. నారాయణరెడ్డిపేటలోని సాయిరాం ఇంగ్లిష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ గవిని పాలేంద్ర జగదీశ్వర్‌బాబు, డైరెక్టర్ రాధారాణి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. తొలుత పాఠశాల విద్యార్థులు 100 అడుగు భారీ జాతీయ జెండాతో ఏడు కిలోమీటర్ల మేర ర్యాలీగా ఆశ్రమానికి చేరుకున్నారు. చిన్నారులకు ఆశ్రమ నిర్వాహకులు స్వాగతం పలికారు.

ఉత్సాహంగా..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ, రూరల్ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. నగర పంచాయతీ కార్యాలయం, ఇస్కపాళెం సచివాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ, పోలీస్‌స్టేషన్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. స్వీట్స్ పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు.

జొన్నవాడలో..

మండలంలోని జొన్నవాడలో ఉన్న కామాక్షితాయి ఆలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

• **విడవలూరు:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్, రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్సై సాయిప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మయ్య, ఎంపీటీసీ సౌందర్య పాల్గొన్నారు.

అవినీతిరహిత సమాజానికి భాగస్వాములు కావాలి

కోవూరు : స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తితో అవినీతి రహిత సమాజం కోసం ప్రజలు, అధికారులు, నాయకులు భాగస్వాములు కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. కోవూరు మండల కార్యాలయ ప్రాంగణంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకంతో ఆమెకు స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం అందుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధులైన గంగవరానికి చెందిన తూములూరు అనంత పద్మనాభయ్య, పల్లిపాడుకు చెందిన స్వర్ణ వేమయ్య, అలగానిపాడుకు చెందిన పుచ్చలపల్లి సుందరయ్య, వీర మహిళ పొనకా కనకమ్మ, ఓరుగంటి మహాలక్ష్మమ్మ, ఖాసా సుబ్బారావు, బెజవాడ గోపాల్‌రెడ్డి లాంటి మహనీయుల త్యాగాలను ఎమ్మెల్యే గుర్తుచేశారు. అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

• కోవూరు కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి పి.చైతన్య ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పోరాటయోధులను స్మరించుకుందాం

కొడవలూరు: స్వాతంత్య్రం కోసం పోరాడిన యోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ కె.స్ఫూర్తి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఆర్‌ఐ సునీల్‌కుమార్, డీలర్ల సంఘ అధ్యక్షుడు మాల్యాద్రి, వీఆర్వోలు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాలి జ్యోతి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. నార్తురాజుపాళెం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుప్రియ జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయతి కార్యదర్శులు జి.జాలయ్య, డి.సురేష్ కుమార్ పాల్గొన్నారు.



ఇందుకూరుపేట : చిన్మయ విద్యాలయంలో..




బుచ్చిరెడ్డిపాళెం రూరల్: నగర పంచాయతీ కార్యాలయంలో..



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: కామాక్షితాయి ఆలయం వద్ద..




కొడవలూరు: నార్తురాజుపాళెంలో..



కోవూరు : పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



విడవలూరు మండల కేంద్రంలో..



కొడవలూరు: తహసీల్దార్ కార్యాలయంలో..

ఇరువర్గాల ఘర్షణ

విడవలూరు : మండలంలోని ఊటుకూరు పంచాయతీ కంచరపాళెం దళితవాడలో పాతకక్షల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య గురువారం ఘర్షణ చేటుచేసుకుంది. కాలనీకి చెందిన విడవలూరు ప్రసాద్ అనే వ్యక్తితో కొర్ర శ్రీధర్, హరి, వెంకయ్య అనే వ్యక్తులకు గత కొంతకాలంగా పాతకక్షలు ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని బుధవారం రాత్రి ఇరువర్గాలకు చెందిన వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని వారి ఇళ్లలోని వస్తువులను ధ్వంసం చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కాకాణి పరామర్శ

పొదలకూరు : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని వైఎస్సార్‌సీపీకి చెందిన కుటుంబాలను గురువారం పరామర్శించారు. డేగపూడిరాజుపాళెనికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కల్యాణ్‌రాజు తల్లి సంవత్సరానికి హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. పద్మావతి నగర్‌కు చెందిన నర్ల కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కృష్ణారెడ్డికి నివాళులర్పించారు. మరుపూరుకు చెందిన మట్టెం రమణయ్య వయోభారంతో మృతి చెందడంతో ఆయన భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కేతు రామిరెడ్డి ఉన్నారు.